# అడల్ట్స్ ఓన్లీ కథ




# ముగ్ధ

## శృంగార కథల పోటీలో బహుమతి అందుకున్న రచన

నందిరాజు పద్మలతాజయరాం

అత్తరు గుబాళింపుతో వాతావరణం మత్తుగా, గమ్మత్తుగా వుంది. పందిరి మంచం దూలాలకి కట్టిన మల్లె పూదండలు, కదంబమాలలు పిల్లగాలికి నెమ్మదిగా ఊగుతున్నాయి. పూలరథంలా వుంది పట్టుపాన్పు.


కిటికీలకి కట్టిన లేత నీలిరంగు జలతారు తెరల్ని ఓరగా ఒత్తిగిలించి బైటికి తొంగి చూశాడు తిలక్. పగటిని మరిపించేంత పండువెన్నెల. అర్ధరాత్రి పూట కూడా మినుకు మినుకుమంటున్న దీపాల్ని చూసి ముసిముసిగా నవ్వుకున్నాడు.

'రేపటినుంచీ నా ఇంట్లోనూ నడిరేయిలో చిరుదీపం అలా వెలుగుతూనే వుంటుంది కదా' అనుకుంటూ ఆకాశం వైపు చూశాడు. ఎక్కడా ఒక్క చిరుమేఘం కూడా లేని ప్రశాంత గగనం. నీలిరంగు వెల్లవేసిన సీలింగ్‌కి కట్టిన పెట్రోమాక్స్ దీపంలాగా నిండు జాబిల్లి. చందమామ నా సొంతం అంటే, నా సొంతం అంటూ పోటీలు పడుతూ, వెలుగుతూ ఆరుతూన్న నక్షత్ర కన్యలు, పిల్లతెమ్మెర మోసుకొస్తూన్న మొగలిపూల సుగంధం.

అంతటి చల్లని వాతావరణంలోనూ తిలక్ ధరించిన లాల్చీ చెమటతో తడిసిపోతోంది. ఎగిసి పడుతున్న గుండె చేసే ధ్వని స్పష్టంగా విన్పిస్తుంది.

''ఛ! మగాణ్ణి. మొనగాణ్ణి. నాకేమిటింత టెన్షన్? అరేయ్ తిలక్! డోంట్ గెట్ టెన్స్‌డ్. రిలాక్స్'' తనకి తానే ఆదేశాలిచ్చుకోసాగాడు. పాత కాలం ఫాను కొద్దిగా చప్పుడు చేస్తూ వేగం పెంచుకుంది.

టైం చూసుకున్నాడు తిలక్. పదకొండూ ముప్పై అయిదు. సరిగ్గా నిన్న ఇదే సమయానికి కృతి పచ్చని మెడలో తను మూడుముళ్ళూ వేశాడు. అరచెయ్యి మందాన వున్న జడచాటుగా తను పెట్టిన గిలిగింతలకి ఒక ప్రక్క నవ్వుతూనే, దానిని ఆపుకునేందుకు వృధాప్రయత్నం చేస్తూ, ఆమె చిరుకోపంగా చూసిన చూపు ఎంత బావుందో! ఆ కళ్ళల్లోకి అలాగే చూస్తూ, ఓ జీవితకాలం తిండీ నిద్రా మరచిపోయి బ్రతికెయ్యొచ్చు అనిపించింది. అందరూ అక్షింతలు చల్లుతూంటే, ఆ బాజాభజంత్రీల నడుమ నెమ్మదిగా ''ఇప్పుడింక నువ్వు నా సొంతం'' అన్న తన వ్యాఖ్యకి చిరుకోపంగా ముడుచుకున్న ఆమె బుంగమూతి గులాబీ మొగ్గలా ముద్దుగా వుంది. అప్పటికప్పుడే ఆ అధరామృతం ఆసాంతం ఆస్వాదించాలనే తన కోరికను అణచుకోడానికి ఎంత ప్రయత్నించవలసొచ్చిందో! తలంబ్రాల వేళ ఎదురెదురుగా కూర్చుని, రంగురంగుల చెమ్కీలు కలిపిన పసుపు తలంబ్రాలు పోసుకుంటున్నారు. మధ్య మధ్య గులాం



చల్లుతున్న స్నేహితురాళ్ళని ముద్దుగా విసుక్కుంటూనే ఆ

పోటీలో నేనే గెలవాలన్న ఆమె పట్టుదల చూస్తే, సయ్యాటకు జోడీ సరిగ్గా సరిపోతుందన్న గట్టి నిర్ణయమే కలిగింది తనకి.

''ఇంక చాలు బాబూ! ఆపండయ్యా!'' అని బతిమిలాడుతున్న పంతులుగారి విన్నపాన్ని మన్నించి ఆ తర్వాత కార్యక్రమం నడుముకు బంధం కట్టే సాంప్రదాయం. కనీ కనిపించని బంగారు రంగు నడుముకు తాడు కట్టేదెలా అని నివ్వెరపోతూండగానే అక్కయ్య తొందరపెట్టింది.

## సంక్రాంతి సొగసులు

**త్రిష హీరోయిన్‌గా నటిస్తున్న కొత్త చిత్రం 'భీమ' సంక్రాంతికి విడుదల కానుంది. లింగుస్వామి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం దీపావళి విడుదల అవుతుందని ముందుగా ప్రకటించినా హీరోకి వైరల్ ఫీవర్ కారణంగా ఈ చిత్రాన్ని సంక్రాంతికి వాయిదా వేశారు. జాతీయ అవార్డు పొందిన నటుడు సూర్య ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నాడు.**



తన చేతివేళ్ళు కితకితలు పెట్టాయేమో నడుము అదంతట అదే నాట్య భంగిమలు పోయింది. ఆమె కళ్ళల్లో ఒలికిన సిగ్గుదొంతరల్లో తన శరీరమంతా మునిగిపోయిన భావన. వంచిన తల ఎత్తని ఆ ముగ్ధను కొంగుకు ముడి వేసుకుని ఏడడుగులూ నడిచాక 'అరుంధతి'ని చూడమన్నారు, పురోహితులవారు. నీలి ఆకాశంలో మెరిసే చుక్కలెన్నో వున్నాయి. అక్కడ ఓ మూల వున్న అరుంధతీ నక్షత్రాన్ని తాను గుర్తించి, కృతికి కూడా చూపించమన్నారాయన. ప్చ్! ఏం లాభం? ఆ నక్షత్రం తనకి కనిపిస్తేనా! ఏ చుక్కని చూసినా నొసటన బాసికం కట్టుకుని, మెరుస్తున్న ముక్కుపుడకతో, నునుసిగ్గుల బుగ్గన దిష్టిచుక్కతో అమాయకంగా కనిపిస్తున్న కృతి రూపమే.

''అదిగో చూడు. అది అరుంధతీ నక్షత్రంట'' తనకే కనిపించని నక్షత్రాన్ని ఆమెను చూడమంటుంటే బోలెడు నవ్వొచ్చింది.

పెళ్ళి తతంగం అయిపోయింది.

అప్పగింతలు అయిపోయాక రాత్రి రెండింటికి ఇంటికి చేరారు తాము. మళ్ళీ ఈరోజు. ఉదయం అంతా సత్యనారాయణ వ్రతం, వెంకటేశ్వర దీపారాధన వగైరాలన్నీ అయ్యాక, మూడు నిద్రల కోసం అక్కయ్య తోడుగా కృతి వాళ్ళ ఊరు కలువకొలనుకు కారులో ప్రయాణం. గతుకుల దారిలో కావాలని కాసేపూ, బ్రేకుల వలన కాసేపూ తను ఆమె మీదికి తూలుతూంటే, ఎవరన్నా చూస్తున్నారేమో అన్న బెదురుతో పక్కకి తొలగి ఒద్దికగా కూర్చుంటున్న కృతి అవస్థ ఎంత ముచ్చటగా వుందో! ఎవరూ చూడకుండా, కృతి నడుము చుట్టూ చెయ్యి వెయ్యడం, నిండుగా వున్న ఆమె సిగపూలని ఆఘ్రాణించడం ఎంత బాగుందో! దొంగ పనులు చేస్తుంటే ఇంత మాధుర్యం వుంటుందని తనకి ఇంతకుముందు తెలియదే అనిపించింది తిలక్‌కి.

* * *

నిండుగోదారి ఒడ్డున పండు ముత్తైదువులా పచ్చగా వుంది కృతి వాళ్ళ ఊరు. కొబ్బరాకులతో పందిరి వేసినట్లు, ఆ చెట్ల నడుమ ఎప్పుడో కట్టిన పాతకాలపు మిద్దె ఇల్లు. మండువా లోగిట్లో పాతకాలపు ఉయ్యాలబల్ల. ఎర్రమట్టి అలికిన నేలమీద తడి సున్నంతో తీర్చిన రంగవల్లులు. మామిడాకులు, బంతిపూలు కలగలిపి కట్టిన తోరణాలు ఇల్లంతా పరుచుకుని వున్నాయి. పెద్దసైజు టి.వి. అంత వున్న రేడియోలోంచి వస్తున్న కర్నాటక సంగీతం వింటున్న కృతి తాతగారు. గోడలకి అలంకరించిన నిలువెత్తు రవివర్మ చిత్రాలు. గుమ్మాల తెరల మీద అందంగా కుట్టిన చిలుకలు, పావురాలు, పూలు. ఎట్టకేలకు తను కోరిన విధంగా పక్కా పల్లెటూరు కన్నెపిల్ల తన సొంతమయినందుకు తిలక్ గుండె ఆనందంతో ఉప్పొంగింది.

ఖరగ్‌పూర్ ఐఐటిలో యమ్‌టెక్ అవగానే ప్రముఖ కంపెనీలో ఉద్యోగం రావటంతో బెంగుళూరు వెళ్ళిపోయాడు తిలక్. అంచెలంచెలుగా అయిదేళ్ళలో ప్రమోషన్లు పొంది ఇప్పుడు అయిదంకెల జీతంతో మంచి పొజిషన్లో వున్నాడు. ఇంటిదగ్గర పెళ్ళి చేసుకోమని పోరు పెట్టడం, తనకే హోటల్ భోజనం బోర్ కొట్టడం, ఇంకేదో కావాలంటూ మనసు ప్రతి రాత్రి నసపెట్టెయ్యటం లాంటి అనేకానేక కారణాల వలన పెళ్ళికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేశాడు తిలక్. అయితే కండిషన్లు కూడా పెట్టాడు. పెళ్ళికూతురు చాలా అందంగా వుండాలి. ఉద్యోగం చెయ్యకూడదు. డబ్బు లేని వారయినా ఫర్లేదు, సాంప్రదాయమైన తెలుగువారి ఆడబడుచు అయి వుండాలి. కట్నం నయాపైసా కూడా అక్కర్లేదు. ఇలా సవాలక్ష పరిమితులు విధించేసరికి పిల్లని వెతకడానికే ఏడాది పట్టింది. కోస్తా, సీమ జిల్లాలన్నీ వెతకగా, వెతకగా కృతి సంబంధం ఖాయం అయింది.

''మరీ పల్లెటూరి పిల్లరా! ఇంకా పరికిణీలూ, ఓణీలే. చుడీదార్ కల్చర్ అయినా లేదు. చదువేమో ఇంటర్మీడియట్టట. ఇంత మంచి చదువు, ఉద్యోగం వుంచుకుని ఏ మోడరన్ అమ్మాయినో ఎంచుకోక, ఇదేం ఛాదస్తం?'' కోప్పడింది తిలక్ అక్క కస్తూరి.

''పోవే! ఈ జీన్సు పాంట్లు, పొట్టి చొక్కాల పిల్లల్ని చూసి చూసి, నాకు ఆడా మగా తేడాయే తెలీకుండా పోతోంది. సంకర తెలుగు మాట్లాడుతూ, కృత్రిమ రంగులు పులుముకునే ఈ మోడరన్ అమ్మాయిలు నాకొద్దు. అసలు నువ్వు వేసుకునే ఆ చుడీదార్లు

చూస్తూనే, నాకు ఒళ్ళు మండుతోంది'' అనే శాడు తిలక్.

''మీ తమ్ముడికి నండూరి వారి ఎంకినో, విశ్వనాథ వారి కిన్నెరసానినో వెతికి తేవాలోయ్. అథమ పక్షం బాపు బొమ్మయినా కావాల్సిందే! ఈ తరం అమ్మాయిలు పనికిరారు! అవునా కవిరాజా!'' వేళాకోళం చేశాడు బావగారు.

అందరూ కలిసి ఏరి కూర్చి ఎన్నుకొచ్చిన మెరుపుతీగ కృతి. పెళ్లిచూపుల్లో చూసినప్పుడే తిలక్ మనసంతా కొల్లకొట్టేసింది. ఆమె కనెప్పల మాటున కనీ కనిపించని అంగీకార భావన అర్థమయి, అప్పుడే ఓకే చేసేశాడు తిలక్. నెల తిరక్కుండానే పెళ్లి సన్నాయి మ్రోగటం, ఎదురుచూసిన తొలిరేయి ఆషుమేఘాల మీద పరుగెత్తి రావడం జరిగిపోయింది.

పాతకాలం గోడ గడియారం పన్నెండు గంటలు కొట్టింది. బైట వినిపిస్తున్న అమ్మలక్కల కబుర్లు ఆగిపోయాయి. కిర్రుమని చప్పుడు చేస్తూ తలుపు తెరుచుకుంది. అటు చూశాడు తిలక్.

లేత నీలిరంగు వెంకటగిరి జరీ చీరకి ముదురు నీలిరంగు అంచుతో, గాజుల చేతిలో వెండి పాల్గ్లాసుతో తడబడుతూ అడుగేస్తున్న కృతి. ఆమె వెనుకగా తలుపు మూసుకుంది. తిలక్‌కి అరచేతులు చెమటతో తడిసిపోతున్నాయి. అది ఆనందమో, ఆందోళనో తెలియని డోలాయమాన స్థితి. చదువుల్లో మెరిక లాంటివాడే కానీ ఈ రకం పరిస్థితికి మాత్రం పూర్తిగా అపరిచితుడు. థియరీ తప్ప ప్రాక్టికల్ నాలెడ్జ్ శూన్యం.

వంచిన తల ఎత్తి రెప్పలల్లారుస్తూ, ఓసారి అతని వైపు చూసింది కృతి.

ఎదురెళ్లాడు తిలక్.

ఆమె వెనుకగా వెళ్లి తలుపు గడియ వేసి, ఆమె భుజాల చుట్టూ చెయ్యి వేశాడు.

''ఇదిగో!'' పాలు అందించింది.

''ఏమిటవి?''

''పాలు''

''కాదు. మురిపాలు. నాకొక్కడికే కాదు, ఇద్దరికీ'' దగ్గరగా తీసుకున్నాడు తిలక్.

''వదలండి. ప్లీజ్!''

''వదలవలసిన రాత్రా ఇది? జన్మంతా గుర్తుండిపోయే మధురమైన రాత్రి'' నెమ్మదిగా ఆమెను నడిపించుకుంటూ మంచం దగ్గరగా తీసుకువచ్చాడు.

పరచి వున్న మల్లెమొగ్గలు మూలగా మూలిగాయి. కదంబమాలలు మాత్రం వాటి అవస్థ చూసి ఫక్కున నవ్వాయి. 'మీరు, పాపం! నలిగిపోక తప్పదీ రాత్రి. పోన్లెండి. మధుర లాలసల్ని వీక్షిస్తూ ఊగుతూ, తూగుతూ మేమీ రాత్రి జాగరణ చేస్తాం. అలసిపోయిన జంటకి హాయినిచ్చాం అన్న తృప్తి మీకు మిగులుతుంది' నచ్చచెప్పాయి.

దిండు పక్కన వున్న బల్లమీది మిఠాయిల్లోంచి కాకినాడ కాజా తీసి ఆమె నోటికందించాడు.

''ఊహు! వద్దు'' ముఖం తిప్పుకుంది కస్తూరి. శంఖం లాంటి చెవికి వున్న ముత్యాల జూకాలు అందంగా కదిలాయి.

''అదేమి! నాకూ వద్దులే!'' పక్కన పెట్టేశాడు తిలక్.

''అది కాదు. మీరు తినండి.''

''నాకు ఆ స్వీట్స్‌తో పనేం లేదింక. అమృతం నాకోసం ఇక్కడ ఎదురుచూస్తోంది కదా!'' చూపుడువేలుతో ఆమె లేత గులాబీ పెదవుల మీద రాశాడు.

తల వంచుకుంది కృతి.

''ఇదంతా సిగ్గే!''

''కాదు'' వెంటనే అంది కృతి.

ఆశ్చర్యపోయాడు తిలక్ ఆ సమాధానానికి.

''మీతో నేనో విషయం చెప్పాలి'' దృఢంగా వుంది కృతి కంఠస్వరం.

## డైలమా

**'ఇల్లలక గానే పండగవుతుందా!' అన్నది పెద్దలమాట. నంది అవార్డు రాగానే తానెంతో ఎత్తుకెదిగిపోయాననుకుంది కమలినీముఖర్జీ. ఆనంద్, మీనాక్షి, గోదావరి, స్టయిల్ చిత్రాల్లో నటించిన ఈభామ తరువాత కొన్ని పెద్ద ప్రాజెక్టుల్లో అవకాశమొచ్చినా రెమ్యూనరేషన్ సరిపోక ఆమె వదులుకుంది. 'శ్రీరామదాసు'చిత్రంలో అవకాశాన్ని కాదన్న కమలినీ ఇప్పుడు డైలమాలో పడిపోయింది. మోడలింగ్‌కి అంకితం అవుతానని పైకి చెబుతున్నా రెమ్యూనరేషన్ విషయంలో ఆమె వైఖరి నచ్చక నిర్మాతలు ఆమెని పక్కన పెట్టినట్టు వినికిడి.**



ఆమెనే చూస్తున్నాడు తిలక్.

''నాకు...నాకు ఈ పెళ్లి ఇష్టం లేదు.''

షాక్ తిన్నాడు తిలక్.

''మరి ముందు ఎందుకు చెప్పలేదు?''

''నన్నెవరూ అడగలేదు. ఎలా చెప్పను?'' ఎదురు ప్రశ్నించింది కృతి.

''అంటే... నాతో పెళ్లిష్టం లేదా? అసలు పెళ్లే ఇష్టంలేదా!'' కొద్దిగా దూరం జరిగాడు తిలక్.

మాట్లాడలేదు కృతి.

''చెప్పు కృతీ! మన రెండు జీవితాలూ పెనవేసుకోవాలన్నా, విడిపోవాలన్నా ఈ రాత్రే పునాది. నీ నిర్ణయం ఏదైనా నేను వినడానికి సిద్ధంగా వున్నాను'' బాధని మనసులోనే అదిమిపట్టాడు తిలక్.


''నాకు.. నాకు.. మీరు నచ్చలేదు'' నెమ్మదిగా అంది కృతి.

నివ్వెరపోయాడు తిలక్.

కాస్త రంగు తక్కువే కానీ తనేమీ అందవికారి కాదు. ఆరడుగుల పొడవు

కాదుగానీ పొట్టివాడేం కాదు. మంచి ఉద్యోగం. మంచి కుటుంబం. పైగా కాణీ కట్నం తీసుకోలేదు. వారంతట వాళ్లే ఇచ్చిన కానుకలు తప్ప తను డిమాండ్ చేసిందేం లేదు. మరి... నచ్చకపోవడమే మిటీ?

"నాలో నచ్చనిదేమిటో చెపితే, సరిచే సుకోవడానికి ప్రయత్నిస్తాను" చెప్పాడు తిలక్. మూగమౌనంగా ఊరుకుంది కృతి. క్రింది పెదవిని పళ్లతో కొరికేస్తోంది. నలిగి పోతూన్న అధరం పట్ల జాలితో నిండింది తిలక్ మనసు.




"పోనీ! నీకు నచ్చేదేమిటో చెప్పు. అలా నడు చుకుంటాను."

"నవ్వనంటే చెపుతాను" ఓవైపు బిడియం, మరోవైపు బెరుకు ఆమె గొంతులో.

## సింప్లిసిటీ

**తెలుగు ప్రేక్షకుల టేస్ట్‌కు తగ్గట్టుగా నటించడంలో అందెవేసిన చేయిగా మారిన స్నేహ ఇప్పుడు 'మనసు పలికే మౌనరాగం'తో జనాల హృదయాలను రంజింపచేసేం దుకు సిద్ధమైంది. 'అమ్మాయి బాగుంది' సినిమా నిర్మాత దేవకుమార్‌రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం మ్యూజిక్ ఈమధ్యే విడుదలయింది కూడా. తెలుగు ఇండస్ట్రీ ఈ చిత్రం విజయం కోసం తపిస్తోంది.**



"అస్సలు నవ్వను" సీరియస్‌గా అన్నాడు తిలక్.

"నాకు... నాకు నాగార్జునలా స్టైల్‌గా వుండే అబ్బాయిలతో పెళ్లి జరగాలనుకున్నాను."

"ఐ సీ.. ఇంకా.."

"అతను చిరంజీవిలా ఫాస్ట్‌గా వుండాలి. శ్రీకాంత్‌లా సున్నితంగా వుండాలి. ఉదయ్‌కిరణ్ లాగా మృదువుగా, రాజేంద్రప్రసాద్‌లా నవ్విస్తూ మాట్లాడాలి. బాలకృష్ణ కలర్ వుండాలి అనుకు న్నాను."

తల తిరిగిపోయింది తిలక్‌కి.

"ఊ.. చెప్పు! బాబూమోహన్ అంత హైట్ వుంటే చాలా!"

"అదిగో! మీరు వెక్కిరిస్తున్నారు. నా భావాలు, అభిప్రాయాలు నావి. అలాంటి వ్యక్తి కోసం ఎంతకాలమైనా ఎదురుచూస్తూ వుంటాను" చాలా గంభీరంగా అంది కృతి.

అందమైన ఆ ఆకృతికి, అమాయకత్వం కూడా దండిగానే వుందనిపించి, ఫక్కున నవ్వొచ్చింది తిలక్‌కి.

ఇంకా సీరియస్‌గా ఆలోచించవలసిన విషయ మేదో వుందని భయపడ్డాడు తను. ఎవర్నో ప్రేమిం చిందనీ, పెద్దలు అంగీకరించకపోతే తప్పక తనను పెళ్లి చేసుకుందనీ సినిమా కథల్ని ఊహించేసుకు న్నాడు.

ఇంతా చేస్తే, అసలు సంగతి ఇది. ఇప్పుడు కావా ల్సింది లౌక్యం.

తనూ చాలా సీరియస్‌గా ముఖం పెట్టి ఆమెకు దగ్గరగా జరిగాడు తిలక్.

"దూరంగా వుండండి. నా కలల రాకుమారుడికే నేను నా తనువు, మనసు అర్పించదలుచుకున్నాను" దూరం జరిగింది కృతి.

"రాకుమారుడు కాదు, రాకుమా రులు అనాలేమో!"

"అదేంటి?"

"అవును మరి! నువ్వు చెప్పిన కారె క్టర్స్ ఒక్కొక్కరిలో వుంచడం సాధ్యం కాకనే కదా, దేవుడు అంతమందిని విడివి డిగా సృష్టించాడు" ఆమె జడ కుచ్చుల్ని తన చేతుల్తో అటూ ఇటూ సవరిస్తూ అన్నాడు.

ఆలోచిస్తూంది కృతి.

"కృతీ! నీకో నిజం చెప్పనా!" గంభీ రంగా అన్నాడు తిలక్.

గోడ గడియారం పన్నెండున్నర అయినట్లు సూచిస్తూ ఠంగున ఒక గంట కొట్టింది.


ఇక తొందరపడకపోతే కబుర్లతోనే తెల్లారిపో యేట్లుంది అనుకున్నాడు.

"అన్నట్లు కృతీ! నువ్వు పుస్తకాలు బాగా చదు వుతావా. అంటే మేగజైన్స్, నవలలూ అవీ?"

"ఊ.. బాగా.. చిన్నప్పుడైతే చందమామలు, బాలమిత్రలు తెగ చదివేదాన్ని. ఇంటర్ పోయింత ర్వాత ఈ రెండేళ్ల నుంచీ సినిమా పత్రికలన్నీ రెగ్యు లర్‌గా చదువుతున్నాను" భయం, బెరుకు కొద్దిగా తగ్గాయి ఆమెకి.

"అయితే నీది మంచి టేస్టుగల లైఫ్‌స్టైల్"

మెచ్చుకోలుగా అంటూ, ఆమె లేతపాదాల పారాణిని తన పాదాలతో తాకుతూ అన్నాడు తిలక్.




గర్వంగా నవ్వింది కృతి.

''నీకో విషయం చెపుతాను అన్నారు కదా! ఏమిటది?'' అడిగింది ఆసక్తిగా.

''అదే! ఎలా చెప్పనా అని ఆలోచిస్తున్నాను. నాకో మేనత్త కూతురుంది. పేరు శృతి. చాలా అందంగా వుంటుంది'' అతని పాదం ఆమె చీర అంచును కొద్దిగా దాటింది.

''అయితే!'' మరో అమ్మాయెవరో అందగత్తె అంటే ఊరుకునేంత సౌమ్యమైన అమ్మాయి కాదు కృతి. ''పైగా బాగా చదువుకుని, ఉద్యోగం కూడా చేస్తోంది. ముఖ్యంగా నేనంటే ఎంతో ఇష్టం. నన్నే చేసుకోవాలని తెగ కోరుకునేది. పూజలు, వ్రతాలు చేసేది. నాలాంటి మంచివాడు, దురలవాట్లు లేని వాడు తనకు భర్తగా కావాలని ఆమె కోరిక'' ఆమెకు దగ్గరగా జరిగి సోగ కళ్లల్లో కళ్లు కలిపి చెప్పసాగాడు తిలక్.

''నిజంగా ఆ అమ్మాయి అంత అందంగా... అంటే నాకంటే బాగుంటుందా?'' అసూయగా అంది కృతి.

''అందం అంటే అంతా, ఇంతా కాదు. మార్వలెస్ బ్యూటీ. నీకన్నా బాగా చదువుకుంది. పైగా నన్నే కోరుకుంది'' ఇప్పుడతని చేతిలో కృతి గోరింటాకు పూసిన అరచేయి నలిగిపోతోంది.

''మరి..మరి..నన్నెందుకు చేసుకున్నారు?'' ఉక్రోషం ఆమె గొంతులో.

''ఎందుకంటే, నాకు నీలో వున్న నిరాడంబరత నచ్చింది. మీ ఊరు, మీ వాళ్లు, ముఖ్యంగా మీ అమ్మ, నాన్న, సంప్రదాయాలు అన్నీ నచ్చాయి. అప్పుడప్పుడు నా కలల్లో కనిపించే అమ్మాయివి నువ్వే అనిపించింది. అందుకే ఒప్పుకున్నాను'' ప్రేమ తొణికిసలాడుతున్న కంఠంతో మాట్లాడుతూనే దగ్గరగా, ఆమెకు బాగా దగ్గరగా జరిగాడు తిలక్, ఒకరి ఊపిరి మరొకళ్లకి తగిలేంత దగ్గరగా.

తననీ, తనవాళ్లనీ మెచ్చుకునేసరికే కృతి మనసులో ఆనందం పొంగుతోంది. మరో ఆడపిల్ల కన్నా తనే అతనిని ఆకట్టుకుందన్న అతిశయం కూడా కలిగింది. మోకాళ్లు దగ్గరగా ముడుచుకుని, చుబుకం వాటిమీద ఆన్చి వింటోంది.

నీలిరంగు జాకెట్టుకి, పచ్చని మెడ మీద ఇంకా తడి ఆరని పసుపుతాడుకి మధ్యన వున్న నున్నటి శరీరం అతనికి పులకింతలు కలిగిస్తోంది.

అతనికి తెలియకుండానే ఆ ప్రదేశంలో, అతని పెదవుల ముద్ర పడిపోయింది.

''అదిగో! అదే వద్దు'' కోపంగా అని మంచం కోడుకి దగ్గరగా అనుకుంది కృతి.

''ఓ! సారీ! ఇక మనం ఒక నిర్ణయానికి వచ్చేద్దాం. మరొక్క పావుగంటలో ఒంటిగంటవుతుంది. మనం ఒకటవుదామో, వద్దో ఈలోపే నిర్ణయించుకుందాం. అయితే ఒక విషయం. నాకు నువ్వెంతో నచ్చావు. ఎంతంటే నా జీవితం మొత్తం నీ కళ్లల్లోకి చూస్తూ నీకే అంకితం చేసేంత. అంచేత నేను మరో పెళ్లి చేసుకోను. ఇలాగే వుండిపోతాను.''

''మరి.. ఆ శృతి?''

''నా జీవితమే శృతి తప్పిన రాగమైపోయింది. ఇక మరో శృతి నాకు అవసరం లేదు. నీ ఇష్టం. నువ్వు నీకు నచ్చిన ఏ హీరోని పెళ్లాడినా, దూరంగా వుండి ఆశీర్వదిస్తాను. ఎక్కడ వున్నా, ఏమైనా, మనమెవరికి వారై వేరైనా, నీ సుఖమే నే కోరుకుంటా. అంతే'' సినిమా పాటల్ని భారీ డైలాగ్గా మార్చి, ఆమె ముఖంలోకి భారంగా చూస్తూ చెప్పాడు తిలక్.

ఇంక తన పని అయిపోయిందన్నట్లు దుప్పటి కప్పుకుని, మంచం మీద ఓ పక్కగా అటు తిరిగి పడుకున్నాడు.

అదురుతున్న గుండెల నిండా ఎన్నో ఆలోచనలు కృతికి. 'తనకోసం బ్రహ్మచారిగా వుండిపోయేంత మంచి మనిషి తన సొంతమయి వుండగా సినిమా హీరోల్లాంటి వాళ్లని కోరుకోవడం ఎంతవరకూ సమంజసం? పైగా తనకన్నా అందమైన, చదువుకున్న పిల్లని కాదని తనను చేసుకున్నాడు.

అంటే తనెంత లక్కీనో కదా! ఛ.. తను తప్పు చేస్తోంది' గట్టిగా అనిపించింది కృతికి.

కృతి తనకు దగ్గరగా జరగటం గమనించి, కళ్లు గట్టిగా మూసుకున్నాడు తిలక్.

''ఏమండీ! ఏమండీ!''

''ఏమిటి? నాకు నిద్రొస్తోంది'' కళ్లు తెరవకుండానే అన్నాడు తిలక్.

''అబ్బ! వినండీ! మీరు... మీరు...''

''ఊ! చెప్పు. మీరెళ్లిపోండి అంటావు. అంతేగా! సరే!''

''అది కాదండీ! మీరే నా హీరో!'' సిగ్గుగా అని అరచేతుల్లో ముఖం కప్పుకుంది కృతి.

''నమ్మొచ్చా!''

తల ఊపింది కృతి.

అసలంటూ లేని మేనత్త కూతురికి థాంక్స్ చెప్పుకుంటూ కృతిని కమ్మేశాడు తిలక్.

పద్దెనిమిదేళ్ల కన్నెతనం కమ్మగా కరిగిపోతుంటే, కొంటెగా అటే చూస్తూ నవ్వుతున్న చందమామను కప్పింది నీలిమబ్బు. నలిగే మరుమల్లెల అవస్థ చూసి ఫక్కున నవ్వే కదంబమాలలు లయబద్ధంగా కదులుతున్నాయి. తీయని తొలిరేయి సమాగమాన్ని ఆహ్వానిస్తున్నట్లు గోడ గడియారం ఒంటిగంట కొట్టింది. ముగ్ధ మనోహరమైన దాంపత్యానికి జేగంటలా వుందది. ☆

## ఏకాగ్రత

**మీరాజాస్మిన్ తెలుగులో బాగానే నిలదొక్కుకుంది. జివిజి రాజు నిర్మాణ సారధ్యంలో నిర్మాణమవుతున్న చిత్రాలు బాక్సాఫీస్ హిట్ అవుతున్నాయి. ఉదయ్ శంకర్ దర్శకత్వంలో రణం హీరో గోపీచంద్ రారాజుగా జనం ముందుకు రాబోతున్నాడు. పేరుకు తగ్గట్టుగా మంచి కథని ఎంపికచేసుకున్న దర్శకుడు ఈ చిత్రంలో మీరాజాస్మిన్ని హీరోయిన్గా తీసుకున్నారు. పందెంకోడి వంటి చిత్రాల్లో నటించిన మీరాజాస్మిన్ ఆతరహాలోనే ఈ చిత్రంలో మంచి నటనని ప్రదర్శించేందుకు మంచి ఏకాగ్రతను సొంతం చేసుకుంటోంది.**

